క్లుప్తంగా

ఘనంగా స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాలు

హుజూరాబాద్‌రూరల్‌: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం శతాబ్ది ఉత్సవాలను సంఘ్ ఏదులపురంశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని వీధుల గుండా విద్యానగర్ శిశుమందిర్ నుంచి హనుమాన్ టెంపుల్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పదసంచలన్ నిర్వహించారు. కదం కదం కలుపుదాం అంటూ నినాదాలు చేశారు. హిందూ సంఘటిత శక్తిని సమాజానికి చాటే విధంగా పెద్దసంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు.

ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న డీసీసీ అధికార ప్రతినిధి మల్లేశం

గన్నేరువరం: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డీసీసీ అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం డిమాండ్ చేశారు. గుండ్లపల్లిలో ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మచ్చలేని నాయకుడిపై ఆరోపణలు అవివేకానికి నిదర్శనమని, దాడులు ఎవరిపై ఎవరు చేశారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇకనైనా జాగ్రత్తగా మాట్లాడాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. సమావేశంలో వంగల సత్యనారాయణరెడ్డి, ఎర్రల రాజయ్య, బొల్లి శంకరయ్య, చాడ సతీశ్‌రెడ్డి, కాల్వ పెద్ద కొమురయ్య, హన్మండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరి రాము, రేపోజ్ కృష్ణమాచారి, బొల్లి నారాయణ, న్యాలపట్ల కనుకయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిసాయం



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అవదూత రవీందర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. రవీందర్‌తో కలిసి చదువుకున్న 2003–04 పదో తరగతి స్నేహితులు ఆదివారం రూ.18,000 వేలు అందించి మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. మరో దస్తగిరి కుటుంబానికి సుమారు రూ.ఐదువేలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేశ్, స్నేహితులు మాతంగి జీనత్, రాములపల్లికి చెందిన శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు.

జ్ఞాపిక అందజేత



జ్ఞాపిక అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

జమ్మికుంట: పట్టణానికి చెందిన పిల్లల వైద్య నిపుణుడు తిరుపతయ్య తల్లి శనిగరం లక్ష్మి ఇటీవల మృతి చెందగా నేత్రదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. హనుమకొండలో ఆదివారం నిర్వహించిన సంస్మరణ సభలో జమ్మికుంట పట్టణానికి చెందిన సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించి ఆమె కుటుంబానికి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భువనగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని పనులు.. తరచూ ప్రమాదాలు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద సర్వీస్ రోడ్డు ప్రమాదకరంగా ఉంది. ఫోర్‌లేన్ నిర్మాణంలో భాగంగా కేశవపట్నం శివారు నుంచి మొలంగూర్ క్రాస్ రోడ్డు వరకు సర్వీస్ రోడ్డు నిర్మిస్తున్నారు. కేశవపట్నం శివారు నుంచి గొల్లపల్లి శివారు వరకు ఫ్లైఓవర్ నిర్మిస్తుండగా వర్షాలతో మొలంగూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఫ్లైఓవర్ మట్టి కూలింది. వీణవంక, శంకరపట్నం మండలాల నుంచి మొలంగూర్ మీదుగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల చింతలపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. గుడాటిపల్లి గ్రామస్తుడు బైక్‌పై ప్రయాణిస్తూ గాయపడ్డాడు. ప్రమాదాలు జరగకుండా సర్వీస్ రోడ్డు, ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



మొలంగూర్ క్రాస్‌రోడ్డు వద్ద సర్వీస్ రోడ్డు పరిస్థితి



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే వసతి గృహాలు, బీసీ, ఎస్సీ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్, మైనార్టీ, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు మేలు చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, కార్యదర్శి మదన్‌రావు, ఫిషర్‌మెన్ నాయకులు పింగిళి రాకేశ్, నాయకలు బండి మల్లేశ్, పొనగంట రవీందర్, సతీష్‌రెడ్డి, బుర్ర కుమార్‌గౌడ్, దొగ్గల భాస్కర్, ఇమ్రాన్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జపానియా, దొడ్డె సదానందం తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలయ్యే వరకూ ఉద్యమాలు

హుజూరాబాద్‌రూరల్‌: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేసేంతవరకు ఉద్యమాలు చేస్తామని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ మండల కన్వీనర్‌గా ఎన్నికైన కొప్పుల శంకర్ తెలిపారు. ఆదివారం పట్టణంలో మాట్లాడారు. నమ్మకంతో మండల కన్వీనర్‌గా ఎన్నుకున్న ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలతో హక్కులు సాధించుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమాలు, పోరాటాలు చేస్తామన్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూంలు ఇచ్చేవరకు పోరాడుతామని తెలిపారు. అనంతరం ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఎన్నిక జరిగినట్లు జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా హుజూరాబాద్ మండల కన్వీనర్‌గా కొప్పుల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, కమిటీ సభ్యులుగా కదిరే రమేశ్, ఎండీ అజ్జు, తొర్రి కొమురెల్లి, మల్లు, మధు, చంద్రయ్య, ప్రతాప శ్రీనివాస్, రాచపల్లి సారయ్య, బోరగాల కుమార్, ఇమ్మడి శ్రీకాంత్, మోరె స్వామి, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు ఎన్నికయ్యారని తెలిపారు.

ప్రైవేటు ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై పోరాటం

మానకొండూర్‌: ప్రైవేటు ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్నవారిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని యాదగిరి శేఖరరావు అన్నారు. మండల కేంద్రంలోని పద్మావతి కల్యాణ మండపంలో ఆదివారం మానకొండూర్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రుల ఓటు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంచి సమాజానికి బాటలు వేసే ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు రూ.పదిలక్షల బీమా, ఆరోగ్య సంరక్షణ రూ.పదిలక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళంగా ముందుకు వచ్చానన్నారు. నిరుద్యోగుల వాగ్దానాలను ప్రభుత్వాలు అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వం హామీలు అమలు చేసే విధంగా పనిచేస్తానని, ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నానని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందన్నారు. మీ సమస్యలపై పోరాటం చేస్తూ మీ వెన్నంటే ఉండే తనకూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్, జిల్లా కోశాధికారి రంగు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నగర అధ్యక్షుడు నరేశ్, శ్రీకాంత్, మండల అధ్యక్షుడు ఆడెపు రవీందర్, ట్రస్మా నాయకులు శ్యాంసుందర్, విజయ, పర్శరాం, శ్రీనివాస్ హకీమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శేఖర్‌రావు

● సీపీఎం శంకరపట్నం కమిటీ

శంకరపట్నం: సీపీఎం శంకరపట్నం కమిటీ ఎన్నిక జిల్లా కార్యవర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా రాజిరెడ్డి, సభ్యులుగా వడ్ల రాజు, కనకం దుర్గప్రసాద్, ఎస్‌డీ బాబా, మైదంశెట్టి యుగేందర్, పిట్టల తిరుపతి ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న నాయకులు

కొక్కెరకుంట రెడ్డి సంఘం కార్యవర్గం



కొక్కెరకుంట రెడ్డి సంఘం కార్యవర్గం

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పబ్బతి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పబ్బతి మల్లారెడ్డి, కార్యదర్శిగా పబ్బతి అంజిరెడ్డి, సహకార్యదర్శిగా బోళ్ల శేఖర్‌రెడ్డి, కోశాధికారిగా బోళ్ల వినయ్‌రెడ్డి, సంఘం సలహా సభ్యులుగా పబ్బతి ప్రశాంత్‌రెడ్డి, తాటు సాగర్ రెడ్డి, బోళ్ల పవన్‌రెడ్డి, అల్లకొండ వేణురెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఎస్సీ ఉపకులాలను పట్టించుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ నర్సయ్య

చిగురుమామిడి: కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్నిమారినా ఎస్సీ ఉపకులాలను పట్టించుకోవడంలేదని, ఎస్సీ వర్గీకరణలో మాస్టిన్ కులస్తులను ఏ గ్రూపులో చేర్చాలని తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిల్ల నర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రామంచ గ్రామంలో మాస్టిన్ హక్కుల పోరాట సమితి ప్రథమ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో నర్సయ్య మాట్లాడారు. స్వతంత్ర భారతదేశంలో మాస్టిన్ కులస్తుల స్థితిగతులు మారకపోవడం బాధాకరమని, భూమిలేని నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి ఐదెకరాల వ్యవసాయభూమి ఇవ్వాలని, అలాగే ఒక ట్రాక్టర్‌ను సబ్సిడీ కింద ఇవ్వాలని కోరారు. సదస్సులో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దర్శనం శంకర్, రాష్ట్ర నాయకులు బి. రమేశ్, ఎన్. కిష్టయ్య, డి. సంపత్, సిద్దిపేట్ జిల్లా నాయకులు డి. సారయ్య, ఎన్. పెంటయ్య, ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ శివారులోని శివశివాణి జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు కేంద్రం నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించనున్నారు. ఈసందర్భంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. రుక్మాపూర్ సెంటర్‌తో పాటు రామడుగు మండలం వెలిచాల గ్రామశివారు కావేరి జిన్నింగ్ మిల్లు వద్ద మరో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు.



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో డ్రైయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో పల్లెల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రత్యేక అధికారులను కేటాయించిన ఫలితం లేకుండా పోతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగుకాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, సిల్ట్‌ను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి, కేశవపట్నం, సెల్ నం 94401 49679

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

ఎమ్మెల్సీ కోదండరాంకు సెక్యూరిటీగార్డ్స్ వినతి

జమ్మికుంట: తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ సంఘం అధ్యక్షుడు పురెల్ల రవీందర్, నాయకులు గట్టయ్య, రావుల సంపత్ ఆదివారం హుజూరాబాద్ పట్టణంలో ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ముప్పై ఏళ్లుగా సెక్యూరిటీ గార్డ్స్‌గా పని చేస్తున్నామని, ఏజెన్సీలను తొలగించి నేరుగా ప్రభుత్వమే వేతనాలు అందించాలన్నారు. రాష్ట్ర మార్కెట్ కమిటీ యార్డుల్లో, చెక్‌పోస్టుల వద్ద అన్నిరకాల విధులు నిర్వహిస్తున్నామనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లామని, ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ కమిటీల్లో పనిచేసే వారిని సెక్యూరిటీ గార్డ్స్‌గా కాకుండా యార్డు అసిస్టెంట్‌గా పిలుస్తున్నారని, తెలంగాణలోనూ యార్డు అసిస్టెంట్‌గా మార్చాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సెక్యూరిటీ గార్డులు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

గంగాధర: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. మండలంలోని కురిక్యాల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. గ్రామాలలో తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ఇంతవరకు కిలో ధాన్యం తూకం వేయలేదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులు తంటాలు పడుతున్నారని, ఇప్పటికే కేంద్రాలు నిండిపోతున్నా కొనుగోళ్లు మాత్రం ప్రారంభించడం లేదన్నారు. ఇప్పటివరకు రైసు మిల్లులు అలాట్ చేయలేదని, అమ్మకానికి పడిగాపులు కాసిన రైతులు విసిగిపోయి ధాన్యాన్ని ప్రయివేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారని. అన్నిరకాల ధాన్యానికి రూ.ఐదువందల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి కోతలు విధించకుండా వెంటనే తూకం వేయాలన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సుంకె రవిశంకర్



ఎన్నికైన రెడ్డి ఐక్యవేదిక మండల కమిటీకి ధ్రువపత్రాన్ని అందిస్తున్న సుదర్శన్‌రెడ్డి

రెడ్డి సామాజిక అభ్యున్నతికి కృషి

చిగురుమామిడి: రెడ్డి సామాజికవర్గంలోని నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే ఉన్నత విద్యకోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు వి. సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిగురుమామిడిలోని డార్విన్ ఉన్నత పాఠశాలలో మండల రెడ్డి ఐక్యవేదిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రెడ్డిలంతా ఐక్యతతో ఉండాలని, రెడ్డి ఐక్యవేదిక చిగురుమామిడి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాటం సంపత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సంది రాజిరెడ్డి, వర్థ కొండాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కేతిరెడ్డి కొండాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాంతాల మహిపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా యాల్ల జనార్దన్‌రెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడిగా శ్యామకూర చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికై నట్లు జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. సర్వసభ్య సమావేశంలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి ఆయా గ్రామాల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

● అన్నారం మాజీ ఉపసర్పంచ్ మృతి

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పడకంటి వీరేశం (38) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందగా ఆదివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, సంపత్‌గౌడ్, నాయకులు పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్ మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

● వరకట్న వేధింపు కేసు

జమ్మికుంట: వరకట్న వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై ఆదివారం కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు. పట్టణానికి చెందిన ఆకుల శైలజ, మహేశ్ నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. హుజూరాబాద్ మండలం ఇందిరానగర్‌లో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరి కుమారులు, మహేశ్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కొంతకాలంగా అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులకు పాల్పడుతున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.



రామడుగు: గోపాల్‌రావుపేటలో టీచర్‌ను సన్మానిస్తున్న 2009-10 పదో తరగతి విద్యార్థులు



చిగురుమామిడి: సుందరగిరిలో 2008-09 విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

శంకరపట్నం/చిగురుమామిడి/రామడుగు: శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986–87, చిగురుమామిడి మండలం సుందరగిరి జెడ్పీహెచ్ఎస్ 2008–09, రామడుగు మండలం గోపాల్‌రావుపేట శ్రీ చైతన్య స్కూల్ 2009–2010 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయా పాఠశాలల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, యోగక్షేమాలు తెలుసుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.



శంకరపట్నం: మొలంగూర్‌లో 1986-87 పదో తరగతి విద్యార్థులు